# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి







జనసంద్రమైన పెద్దగట్టు

## వేసవికి ముందే...

### రిజర్వాయర్ లో అడుగంటుతున్న నీటి నిల్వలు... ప్రస్తుత నీటినిల్వ 181.92 టిఎంసీలు

# సాగర్ ప్రాజెక్టు ఖాళీ...

**ప్రజాపక్షం/నందికొండ:** గత 25 రోజులుగా ఆంధ్రప్రదేశ్ కుడి కాలువ ద్వారా లెక్కకు మించి రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించకపోతు ఉండటంతో వేసవికి ముందే ప్రాజెక్టు ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఏపీ నీటి వాడకం విషయంలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఎటువంటి ఆక్షేపణ తెలుపకపోవడం గతంలో ఈ విషయమై కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అధికారులు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోపోవడం శోచనీయం. నీటిని ఈ విధంగా తరలించుకుపోతే ఈసారి తెలంగాణలో యాసంగి కష్టమేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏపీ ఇలా వారి వాటాకుమించి కృష్ణా జలాలను వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని తెలంగాణ ప్రాంత మేధావులు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి ఇదేవధంగా కొనసాగితే మందు వేసవికి ముందే ప్రాజెక్టు ఖాళీ అయ్యి తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని దీనితో తెలంగాణ రైతులకు అన్యాయం జరిగి సాగు, తాగు నీటికి అల్లాడే పరిస్థితి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కృష్ణానది జలాల్లో ఏపీ తాత్కాలిక కోట 512 టీఎంసీలు కాగా ఇప్పటివరకు ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి 646 టీఎంసీల నీటిని తరలించుకుపోయింది దీనితో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి.ఇప్పటికే నీటి వాడకం విషయంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయవలసింది కానీ అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉండగా అందులో డెడ్ స్టోరేజ్ కింద 131 టీఎంసీలు తీసివేస్తే అందుబాటులో 50 టీఎంసీలు కూడా ఉండటం లేదు మరోవైపు సాగర్ ఎడమ కాలువ కింద 6.5 లక్షల

ఎకరాల ఆయకట్టుకు సాగునీటి తోపాటు హైదరాబాదుతో సహ ఇతర జిల్లాలకు తాగునీటిని అందించాల్సి ఉంది. సాగర్ రిజర్వాయర్లో నీటిమట్టం 590 అడుగులు ఉన్నప్పటినుండి మూడు నెలలుగా ఏపీ రోజు 10



వేల క్యూసెక్కుల కన్నా ఎక్కువ నీటిని వాడుకుంటుంది. ఏపీ ఇంత పెద్ద మొత్తంలో జలాలను తరలించుకుపోతున్నా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చూసి చూడనట్లు వ్యవహరిస్తుఉండటం పలు అనుమానాలకు తావిస్తుంది.జూన్ నుంచి మే 31 వరకు ఉమ్మడి రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఏ రాష్ట్రం ఏ మేరకు వినియోగించుకోవాలనేది త్రిసభ్య కమిటీ నిర్ణయిస్తుంది రాష్ట్రాల డిమాండ్లను ,అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పరిగణలోకి తీసుకుని ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలను కేటాయించాలి కానీ ఈ ఏడాది యాసంగి సీజన్ ప్రారంభమైనా నీటి సంవత్సరం ముగిసేందుకు 4 నెలల కన్నా తక్కువ సమయమే ఉన్నా ఇప్పటికీ త్రిసభ్య కమిటీ సమావేశం జరగకపోవడం గమనార్హం. గత నెల 21న నిర్వహించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశంలో నీటి వాటా విషయంపై చర్చలు జరపలేదు పైగా రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగినంతగా లేవని వచ్చే ఏడాది వరకు తాగునీటి అవసరాలు ఉన్న నేపథ్యంలో అప్పటివరకు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఉచిత సలహాలు ఇచ్చారు దీనిని బట్టి నీటి పంపకాల విషయంలో బోర్డు ద్వంద వైఖరి స్పష్టమవుతుంది. నీటి వాటాల విషయంలో కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు ద్వంద వైఖరిని వీడి తెలంగాణకు రావలసిన నీటి వాటాల విషయంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా బోర్డ్ పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది లేనిపక్షంలో రాష్ట్ర రైతాంగానికి ఈ వేసవిలో తీరని అన్యాయం జరుగుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు.




## 19 నుంచి 28 వరకు స్వర్ణగిరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

### వెల్లడించిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఈనెల 19 నుండి 28 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో నవాహ్నిక పంచకుండాత్మక ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 19 తేదీ నుండి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొదటిసారిగా అద్భుతమైన విశేషం. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో అంకురార్పణ రోజున ఉదయం 6 గంటల నుండి 7 గంటల మధ్యలో మూలవిరాట్ పాదపద్మాలను స్పర్శించనున్న సూర్య కిరణాలు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని శ్రీవారి భక్తులందరూ దర్శించుకోని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. మొదటి సంవత్సరం బ్రహ్మోత్సవాలను స్వర్ణగిరి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 9 రోజుల పాటు విశేష సేవలు , హోమాలు అలాగే స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేయించిన 12 రకాల వాహనాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహన సేవలో స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఆలయ మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## 17మందికి జీవిత ఖైదీ 6వేలు జరిమానా

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** దసరా పండుగ సందర్భంలో దళితుని కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొట్టి చంపిన కేసులో 17 మందికి జీవిత ఖైదు శిక్ష,6వేలు జరిమానా విధిస్తూ మంగళవారం ఎస్ సి, ఎస్‌టి అట్రాసిటీ విచారణ న్యాయమూర్తి రోజా రమణి సంచలమైన తీర్పుని ఇవ్వడం జరిగింది. కేసు వివరాలకు వెళితే ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురు మండలం అంజిపేట గ్రామానికి చెందిన బట్ట లింగయ్యను గత 2017 సెప్టెంబర్ 30వ తేదీన విజయ దశమి పండుగ రోజు జమ్మి చెట్టు వద్దకు వెళుతుండగా అప్పటి గ్రామ సర్పంచ్ పోలబోయిన లింగయ్య పోతుబలంతో కొంతమంది బట్ట లింగయ్య ను కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడి చేయడమే కాకుండా అక్కడ ఉన్న మృతుని కుమారుడు, ఇద్దరు కూతురులపై విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగింది. ఇట్టి సంఘటనపై మృతుడు కుమారుడు బట్ట వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు అడ్డగూడురు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం సరైన ఆధారాలు కోర్టుకు సమర్పించగా మంగళవారం విచారణ అనంతరం నిందితులకు జీవిత ఖైదు తో పాటు 6వేలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. అయితే ఇటి కేసు కొనసాగుతున్న సమయంలో ఒక వ్యక్తి మృతి చెందడంతో 17 మందికి జీవిత ఖైదు విధించడం జరిగింది.

## 15 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదు

### పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్నగూడ ప్రాజెక్టు రిజర్వాయర్లో ముం పునకు గురైన నర్సిరెడ్డి గూడ ముంపు బాధితులు ముద్దం నరసింహ ఆధ్వర్యంలో 20 మంది బాధితులు జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి మంగళవారం ఆపివేశారు. 32 మందికి ఇండ్ల స్థలాలు, 15 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని భూములు కోల్పోయిన పక్షంలో గ్రామంలో ఉండకపోవటంతో మాకు ఇంతవరకు ప్యాకేజీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకొని సిఐ నవీన్ కుమార్, ఎస్సై ఎం



కృష్ణారెడ్డి సిబ్బందితో వచ్చి బాధితులకు సర్ది చెప్పి ప్రాజెక్టు అధికారుల వద్దకు తీసుకు వెళ్లారు.



## కారు బోల్తా.. తృటిలో తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** పట్టణ సమీపంలోని ఇటుకల బట్టీల దగ్గర ఉదయం గుంటూరు నుండి కరీంనగర్ వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ప్రయాణిస్తుండగా ఎవరికి ఏలాంటి ప్రాణాపాయం లేకుండా బయటపడ్డారు. గాయాలైన వారిని 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్‌లో పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారని బాధితులు తెలిపారు.

## పండ్ల వ్యాపారుల సంఘ సభ్యుడు మస్తాన్ మృతి



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారస్తుడు మస్తాన్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ సంఘం గౌరవ అధ్యక్షులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ షేక్ బషీర్ అనారోగ్యంతో మృతి చెందిన మస్తాన్ ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవాడానికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం అంత్యక్రియలకు ఐదువేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షమిఉల్లా, ఇస్మాయిల్, సుబాని, జానిమియా, సున్ని, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రఘునాధరాజు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాస్కరుని రఘునాథరాజును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ, నూతన మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవ రెడ్డి, గగపురం మల్లేష్, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మాజీ జడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కంకాల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో నాకు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కల్పించినందున పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.



## దామెర బాబురావును గెలిపించండి




**ప్రజాపక్షం/యాదాద్రి :** నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు) తరపున టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తునున దామెర బాబురావును గెలించాలని ఆయన కోరారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర బాబురావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గాని ఏ మాత్రం పాటుపడకుండా వారి వ్యక్తిగత స్వలాభం కోసం, వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి మాత్రమే వారు శాసనమండలికి వెళుతున్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో డిటియు సుధాకర్ సార్, రాజు సార్, నాయకులుమురళి కృష్ణ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోర్ కమిటిసభ్యులు శ్రీకాంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భువనగిరి :** గుండెపోటుతో రెండు రోజుల క్రితం మృతి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల రిపోర్టర్ మహమ్మద్ గౌస్ కుటుంబానికి మంగళవారం ప్రజాపక్షం జిల్లా బ్యూరో రిపోర్టర్ దుడుక రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా విలేకరులు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. గౌస్ సతీమణి, కుమారులు రిజ్వాన్ ఇర్ఫాన్‌లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేసి గౌస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విశాలాంధ్ర, మన తెలంగాణ, ప్రజాపక్షం తెలుగు దినపత్రికలో దాదాపుగా 15 సంవత్సరాల పైగా సేవలందించిన గౌస్ మృతి తీరని లోటుగా పేర్కొన్నారు. గౌస్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు బొబ్బిలి ఉమామహేశ్వర్, చెన్ రాజు శేఖర్, లోడి భాస్కర్, గోస్కొండ సంజీవరావు, పులి బాల్ నర్సయ్య, జిట్టా రాములు, కొలనుపాక కొండల్, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి యువ నాయకుల ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీకటిమామిడి హై స్కూల్, బొమ్మల రామారంలోని మోడల్ స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లంబాడి హక్కుల పోరాట సమితి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి, బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్‌లు మాట్లాడుతూ సేవాలాల్ చూపిన మార్గాన్ని ఆచరించాలని, ఆయన త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు. బంజారా చరిత్ర విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి, జీవిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల్ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సేవాలాల్ సేన యూత్ సభ్యులు తిరుమల గిరి, గౌరవ అధ్యక్షులు, అశోక్, కుమర్, అధ్యకుడు తేజ నాయక్ పాల్గొన్నారు.

## సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే ప్రత్యామ్నాయం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రపంచంలో పెట్టుబడిదారి వ్యవస్థ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని అంతిమంగా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే ప్రత్యామ్నాయమని ఎంసీపీఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ హోటల్లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు వస్కుల సైదమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో దినదినం పతనం అవుతున్న సామ్రాజ్యవాద పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా వామపక్ష సోషలిస్టు ఆర్థిక ప్రత్యామ్నాయంతో కూడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రపంచంలో ఏర్పడుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకలపై దాడులకు పాల్పడుతుందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పేదలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రానున్న కాలంలో దేశంలో, రాష్ట్రాల్లో కమ్యూనిస్టు వామపక్ష, లౌకిక శక్తులను ఐక్యం చేయడానికి, ప్రత్యామ్నాయ నిర్మాణం చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గాదగోని రవి, వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వస్కు ల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, వనం నజీర్, పెద్దారపు రమేష్, హంసారెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.



## జిల్లా అదనపు ఎస్‌పికి సతీవియోగం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా అదనపు ఎస్పి మేకా నాగేశ్వర్ రావు సతీమణి నూతన్ ఫ్లవర్ సోమవారం సాయంత్రం ఎల్‌బి నగర్ కామీనేని ఆసుపత్రిలో అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రక్తదానం...అభినందనీయం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో మహిళకు రక్తదానం చేయడం పట్ల యువకుడిని పులవురు అభినందించారు. వివరాలలోకి వెళితే పట్టణంలోని విజయ హాస్పిటల్ కి మంగళవారం ఎలక రాజేశ్వరి అనే మహిళ పెద్ద ఆపరేషన్ చేయించుకునేందుకు వచ్చింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఆమెకు ఓపాజిటివ్ గ్రూప్ బ్లడ్ అవసరమని తెలియజేయడం జరిగింది. సదరు మహిళ తరపు బంధువులు ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ చైర్మన్ శీలం వెంకీకి ఫోన్ చేసి తమ పరిస్థితిని వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన వెంకీ కోలపూడి చంటి(శ్రీనాద్)కు ఫోన్ చేయగా అతను మానవతాదృక్పదంతో స్పందించి ఓపాజిటివ్ గ్రూప్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. కోరిన వెంటనే బ్లడ్ ఇచ్చిన కోలపూడి చంటిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్, గోపి,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సర్వోత్తంరెడ్డికే ఓటు వేయాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** నల్గొండ, వరంగల్, ఖమ్మం బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డికే ఓటు వేసి గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం ఎమ్మేల్సీ ప్రముఖ బోట్టు క్రిష్ణ అన్నారు. ఆయన మంగళవారం నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మోటకొండూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల శ్రీదర్ రెడ్డి, మండల ఎమ్మెల్సీ ప్రముఖ భూమండ్ల సతీష్, కిసాన్ మోర్చ నాయకులు అనంతల పాండురంగారెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు బైరపాక స్వామి పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం పంపిణి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలోని పలు పేద కుటుంబాలకు ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ మంగళవారం 5కేజీల బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులకు, దివ్యాంగులకు, పేద కుటుంబాలకు చెందిన 85 కుటుంబాలకు బియ్యం పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రమాబాయి తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కేజీవిబి పాఠశాలలో చీకటిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, రామా గౌడ్, రవిశంకర్, మహేష్ గౌడ్, గణేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడికి విశేష పూజలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురంలో కొలువైనటువంటి శ్రీఅభయాంజనేయ స్వామికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేకంగా మాన్యూసూక్తం మంత్రంతో అభిషేకం,సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్ర నామార్చన వంటి కార్యక్రమాలు చేశారు. స్వామివారికి అరటిపండ్లు,పులిహోర,దద్ధోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని పెండ్లీపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేయులు గత వారం అనారోగ్య కారణంతో మరణించాడు. ఆంజనేయులుతో కలిసి స్థానిక జెడ్పిహెచ్ఎస్‌లో 2005 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు మానవతా దృక్పదంతో అందరూ కలిసి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు రూ. 46వేల నగదు, 50 కేజీల బియ్యం బస్తాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు స్నేహితులు సునమోని యాదయ్య, అనిమళ్ల సురేష్, బొడ్డుపల్లి శేఖర్, అందుగుల ఏడుకొండల్, లచ్చిరాం, కొండల్, మల్లేష్, రాజు, శ్రీరాములు, యాదయ్య, వేణు, లచ్చయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మంగళవారం ఉదయం చెన్నారం గ్రామం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొండమల్లేపల్లికి ఇసుక లోడుతో వస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైన ఇసుకను రవాణా చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



## శివాజీ విగ్రహ ఏర్పాటు అడ్డుకోవడం హేయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేయబోయే ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను అధికారులు తొలగించడాన్ని హేయమైన చేయగా భవిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ మండిపడ్డారు. కొండాపూర్ గ్రామంలో గద్దెను కూల్చడంపై బిజెపి, విహెచ్‌పి, కొండాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించిన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడికి యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, బొమ్మలరామారం ఎస్ఐ శ్రీశైలం యాదవ్, రాజపేట ఎస్ఐ అనిల్ కుమార్ తో సహా 50 మంది పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా ను విరమింప చేశారు.అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, డొంకన రాజు గౌడ్, విహెచ్పి మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్ కుమార్, ఆకుల సైదులు, కందుకూరి చిన్న చలమయ్య పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** నేడు(బుధవారం) తుంగతుర్తి పట్టణంలో నిర్వహించే లంబాడీల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకను లంబాడీఈలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావత్ జుమ్మిలాల్ నాయక్, రాములు నాయక్‌లు కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంచార జాతులుగా ఉన్న లంబాడీలను స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకునేలా చైతన్యం చేసిన మహానీయు డన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాణోతు కిష్టు నాయక్, హీరు నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, జైపాల్ నాయక్, లక్ష్మ ణ్ నాయక్, భాగ్య నాయక్, సుధాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు కేటాయించిందని ఎన్నికల నోటిఫికేషన్ వలన ఆగిపోయిన నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మంది దళిత లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోకిల మహేష్ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ అంబేద్కర్ భవనంలో దళిత బంధు సాధన కమిటీ ఉమ్మడి జిల్లా బాధితుల సమావేశం బడుపుల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళిత బంధు నిధులు విడుదలై నేటికీ దళిత లబ్ధిదారులకు అందించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో హుజూరాబాద్ మధిర నియోజకవర్గాలలో రెండవ విడత దళిత బంధు అమలు చేసి నల్లగొండ జిల్లాలో అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా దళితుల రాతలు మారలేదని దళితుల పేర మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకారంగా అంబేద్కర్ అభయ హస్తం పేరా 12 లక్షల రూపాయల పథకం ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు అంబేద్కర్ భవన కన్వీనర్ బొర్ర సుధాకర్ దళిత బందు సాధన కమిటీ నాయకులు కందుల లక్ష్మయ్య, అవుట రవీందర్ నాయకులు ఖతర్నాక్, ఆదిమల్ల లింగయ్య, అవుట రవీందర్, పేర్ల అశోక్, పెరిక యాదయ్య, ఈర్ల ప్రసాద్, కందుల రమేష్, కొప్పోలు విమలమ్మ, దర్శనం రాంబాబు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జాగ్రత్తగా చేపట్టాలని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇంటి స్థలం కలిగి పక్కా ఇల్లు లేని పేదలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుడిసెల్లో, ఏసీసీ రేకుల కప్పులో, పెంకుటిల్లులో నివసించే వారిని, ఉమ్మడి కుటుంబంలో వారికి అర్హులుగా గుర్తించాలన్నారు. గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో బ్యాగుల్లో మొక్కలు మొలకెత్తే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల చివరి వరకు ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీవో మాతంగి రమేష్, ఏపీవో ఎం.కళావతి, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిఏ పల్లి గ్రామపంచాయతీని పరిశీలించిన డిపిఒ

**ప్రజాపక్షం/పెద్దఅడిచర్లపల్లి:** పిఏ పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్మశానవాటికను కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు.కంపోస్ట్ షెడ్యూల్లో వర్మికంపోస్ట్ తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి తో పాటు అధికారులకు సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అదేవిధంగా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని కార్యదర్శిని ఆదేశించారు.ఆయన వెంట ఎంపీడీవో చంద్రమౌళి ఎంపిఓ వెంకన్న తదితరులు ఉన్నారు.





## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎంపిపి రేఖ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాద పూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసిన స్టడి మెటీరియల్‌ను కలెక్టర్‌కు అందజేయగా ఆమె పరిశీలించి మాజీ ఎంపిపిని అభినందించారు. విద్యా, వైద్య, మౌలిక వసతుల కోసం మండల వ్యాప్తంగా వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకొని ప్రశంసించారు.

## కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలుగా అంజమ్మ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండల మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మీ దేవికాల్వ గ్రామానికి చెందిన బొమ్మగాని అంజమ్మ సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా నియమాపక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా నూతన అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ విలేకరులతో మాట్లాడుతూ తన ఎన్నికకు సహాకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు పైల్ల సోమిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణ చందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఎన్నికలైన గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు.

## పూల రవీందర్‌ను గెలిపించుకుందాం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నల్గొండ, వరంగల్ ,ఖమ్మం ఉమ్మడి జిల్లాల టీచర్ ఎంఎల్సీ అభ్యర్థి బీసి నేత పూల రవీందర్‌కు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్, బీసి జన సభ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కావాలంటే బీసి బహుజన ఉపాధ్యాయులందరూ పూల రవీందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బీసి మహాసభ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, మున్నురుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య, దేవరకొండ నియోజక వర్గ మున్నురుకాపు సంఘం అధ్యక్షుడు కోట్ల జగదీష్ పటేల్, హిందూ బీసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్, లోకసాని నరేందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.





## కాలువ పరిశీలన

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: తుర్కపల్లి మండలం పల్లెపాడు నుండి భువనగిరి మండలం వడపర్తి, హన్మపురం చెరువలకు వచ్చే కాల్వను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. దిగువకు వచ్చే నీటి విడుదల పై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, నాయకులు నానం కృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, పాశం శివానంద్, నర్సిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాపక్షం/తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో తుర్కపల్లి మండల బిఆర్ఎస్ యువజన నాయకులు పల్లె ప్రసాద్ గౌడ్ కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువజన నాయకులను బావి తరాలకు ఉపయోగపడే విధంగా కేసీఆర్ నాయకత్వం, దిశ, నిర్దేశం ఉండేదని ప్రసాద్ గౌడ్ గుర్తుచేసుకున్నారు.

## నన్నూరు నర్సిరెడ్డికి సన్మానం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: తెలుగుదేశం కార్యాలయంలో నల్లగొండ అసెంబ్లీ ఇంచార్జి ఎల్ వి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులునన్నూరి నర్సిరెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యల్ వి యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి నర్సిరెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి అవకాశం కల్పించడం చాలా సంతోషం అని,వారు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు వెంకటేశ్వర్లు, బక్కతొళ్ల ఇస్తారి, గోగుల నాగరాజు, గంగాధర్ స్వరాజ్,కంచనపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో ఇంచార్జీల పాలన

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో 8 అంగన్‌వాడీ కేంద్రాలలో రెగ్యులర్ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు లేక ఇంచార్జీల పాలనలో అంగన్‌వాడీలను నడుపుతున్న పరిస్థితి. అంగన్‌వాడీ కేంద్రాలలో రెగ్యులర్ టీచర్లు, ఆయాలు లేకపోవడం వలన అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు ప్రీ ప్రైమరి విద్య దొరకని పరిస్థితి నెలకొందని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అంగన్‌వాడీలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ఆయాలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు...



ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ పట్టణ కేంద్రంలోని హాస్టళ్లను మంగళవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇంచార్జి నల్ల శ్రీకాంత్ జాంభవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి బాలుర హాస్టళ్ల కనీసం పరిశుభ్రత లేకుండా పోయాయని, గదులలో లైట్స్ లేక చీకట్లో విద్యార్థులు పడుకుంటున్నారని, గదులలో డోర్లకు, కిటికీలకు దుప్పట్లు దాపుగా పెట్టి విద్యార్థులు నిద్రిస్తున్నారని, మరుగుదొడ్లు, వాటర్, కరెంట్ సౌకర్యాలు లేక విద్యార్థులు పాఠశాలలకు, కాలేజిలకు వెళ్ళకుండా చెడు తిరుగుళ్లకు అలవాటుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమస్యలను పట్టించుకోకుండా, హాస్టళ్లకు రాకుండా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్‌లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రోహిత్, శివకుమార్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ అరెస్ట్ అప్రజాస్వామికం



ప్రజాపక్షం/చండూరు: మాజీ కౌన్సిపల్ అన్నెపర్తి శేఖర్ అరెస్ట్ అప్రజాస్వామికం అని మాదిగ సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. మంగళవారం మాదిగ ఐక్య వేదిక సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఆర్థిక లావాదేవిల విషయంలో వ్యక్తిపై దాడి చేవారనే కారణం చేత దళిత నాయకుడు ,మాజీ కౌన్సిలర్‌ను అప్రజాస్వామికంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అన్యాయమని పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా , జడ్ పిటిసిగా ప్రజలకు సేవలు అందించిన మాజీ ప్రతినిధిని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసేలా అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు కురుపాటి సుదర్శన్ , ఇరిగి గురునాధం , ఇరిగి రామన్న , నల్లగంటి రమేష్ , అన్నెపర్తి యాదగిరి, తీగల అశోక్ , నారపాక అంజి, యేసు, ఇరిగి దుర్గ ప్రసాద్, కురుపాటి శంకర్ , ఎల్వర్తి జగన్ , ఇరిగి రామకృష్ణ , తరి సురేష్ , ఇరిగి కుమార్ , తలారి వెంకటేశ్వర్లు, దుబ్బ గణేష్ , బుషిపాక నగేష్ , అన్నెపర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీసేందుకే టిఎల్ఎం మేళా



ప్రజాపక్షం/డిండి: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు గాను టీఎల్ఎం మేళా ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యానాయక్ అన్నారు. మంగళవారం మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గోప్యానాయక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడం ద్వారా విద్యా వైజ్ఞానికతను పెంచడంలో విద్యార్థి కేంద్రీకృత విద్యను అందించడానికి టీఎల్ఎం మేళా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన తెలుగు, గణిత, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం స్టాళ్లను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తౌక్లాపూర్ స్కూల్ కాంప్లెక్స్ జిహెచ్ఎం కృష్ణమూర్తి హజరుకాగా, మాజీ ఎంపిటిసి ఉప్పుగంటి శ్రీదేవి ప్రశాంత్‌రావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, కందుకూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనయ్య, ఉపాధ్యాయులు విఠల్, మధు, సిఆర్‌పి రాము, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని కాపాడుకుందాం

ప్రజాపక్షం/డిండి : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి గా టిపియూఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం డిండి మండల కేంద్రంలోని పాఠశాల, కళాశాలలో అధ్యాపక, ఉపాధ్యాయులను కలిసి బిజెపి నాయకులు ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఉపాధ్యాయులు జీతాలు, డిఏ, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, మెడికల్ బిల్లులు, సిపిఎస్ ఏరియర్స్ రాక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడితే మరల కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వంకు భజన చేయడం, పాలాభిషేకం చేయడం తప్ప ఎలాంటి ఉద్యమాన్ని నడపలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, సైదా, అంజి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంలో దేవరకొండ టాప్



ప్రజాపక్షం/దేవరకొండ: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ నందు మంగళవారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదులో దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించిన తెలుగు దేశం పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జీ వస్కూల కృష్ణయ్యను తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు కృష్ణయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సినియర్ నాయకులు డా. విజయ్‌కుమార్, సంతోష్, సీతారాములు, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలు పరిష్కరించాలి

ప్రజా పక్షం/మర్రిగూడ: పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాండురంగారెడ్డికి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి లాగిన్ అమలు కోసం రైతులు వేయి కనులతో చూస్తున్నారు వేంటనే రైతుల భూ పెండింగ్ సమస్యలను పరిష్కరించే భూ భారతి లాగిన్ ఓపెనింగ్ చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్క భూ సమస్య పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వము కనికరించి భూభారతి లాగిన్ పథకము రెవెన్యూ అధికారులకు అనుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం రాములు, రియావుద్దీన్, పాండు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూల రవీందర్‌ను గెలిపించుకుందాం



ప్రజాపక్షం/హాలియా: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపుకు మున్నూరు కాపులు కృషి చేయాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ పుట్టా పురుషోత్తమరావు పటేల్ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మున్నూరు కాపు సంఘం సభ్యులచే సమావేశం నిర్వహించారు సందర్భంగా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు ఖాయమని అన్నారు.ప్రతి మున్నూరు కాపు బిడ్డ కృషి చేయాలని కోరారు సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ,నల్లగొండ సుధాకర్ లోకసాని,లోకసాని శ్రీనివాస్,నల్లగొండ శ్రీనివాస్, వనమాల కోటి,వెంకటయ్య పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందుకున్న ముత్యం సుధాకర్

ప్రజాపక్షం/గుండాల: 2008 సంవత్సరంలో ఉపాధ్యాయునిగా కామన్ మెరిట్ పద్ధతి ద్వారా ఎంపికైన మండల పరిధిలోని బ్రహ్మోజిపల్లి గ్రామానికి చెందిన ముత్యం సుధాకర్ జీవో నెంబర్ 28ద్వారా మధ్యంతర ఉత్తర్వుల ద్వారా 30 శాతం ఉద్యోగాలను టిటిసికి కేటాయించడంతో ఆనాడే రావాల్సిన ఉద్యోగం రాకపోవడంతో కోర్టుల చుట్టు తిరిగిన ఫలితం లేకుండా పోయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి చొరవతో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ముత్యం సుధాకర్ రామారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా మండల వనరుల కేంద్ర విద్యాధికారి అగ్గిరాములు చేతులు మీదుగా నియామక పత్రం అందుకున్నారు.









# పెద్దగట్టు జాతర దృశ్యమాలిక





















SMOKE BISCUIT